మహిళల ఆర్థిక బలోపేతమే సీఎం లక్ష్యం

బద్వేలు అర్బన్ : మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి వారి ముఖాలలో సంతోషం చూడడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు పేర్కొన్నారు. బద్వేలు మున్సిపాలిటీ, బద్వేలు రూరల్‌కు సంబంధించిన వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఇచ్చిన ప్రతి హామీ తోపాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే ఉత్తమ సీఎంగా నిలిచారన్నారు. గత టీడీపీ ప్రభుత్వం మహిళలను మోసగించి నేడు అధికారంలోకి వచ్చేందుకు కల్లబొల్లి మాటలు చెబుతూ మభ్యపెట్టాలని చూస్తున్నార న్నారు. వారి మోసపూరిత హామీలను ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని తెలియజేశారు. పురపాలక సంఘంలోని 1045 స్వయం సహాయక సంఘాలలోని 10038 మంది మహిళలకు రూ.8.93 కోట్లు, అలాగే మండల పరిధిలోని 420 స్వయం సహాయక సంఘాలలోని 4256 మంది మహిళలకు రూ.3.56 కోట్లు చొప్పున లబ్ధి చేకూరిందని తెలిపారు. అనంతరం మెగా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, పీఆర్‌ఆర్‌డీ ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి, కుడా చైర్మన్ గురుమోహన్, ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్‌లు సుందర్‌రామిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కేశవరెడ్డి, జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రామసుబ్బారెడ్డి, పెద్ద పోలిరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు సాయి క్రిష్ణ, గోపాలస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తాలక్ష్మిదేవిశ్రీరాములు, వైస్ చైర్మన్ సుబ్బారెడ్డి, మున్సిపాలిటీ, మండల కన్వీనర్‌లు యద్దారెడ్డి, మల్లేశ్వర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

గోపవరంలో..

గోపవరం : మహిళల ఆర్థికాభివృద్ధే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. రాచపూడి నాగభూషణం డిగ్రీ కళాశాల ఆవరణలో 4వ విడత వైఎస్సార్ ఆసరా నిధుల విడుదలకు సంబంధించి సభ నిర్వహించారు. ఈ సభకు మండలంలోని దాదాపు 2 వేల మంది డ్వాక్రా సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా 600 హామీలను అమలు చేస్తామని ప్రజలకు చెప్పి.. గెలిచాక వాటిని తమ పార్టీ వెబ్‌సైట్ నుంచి మ్యానిఫెస్టోను తీసేసిన ఏకైక పార్టీ టీడీపీ అని ఎద్దేవా చేశారు. సీఎం వైఎస్ జగన్ మాట ఇస్తే వెనక్కు వెళ్లరని తప్పక నెరవేరుస్తారు అనేందుకు డ్వాక్రా రుణాల మాఫీనే ఉదాహరణ అన్నారు. మాట నిలబెట్టుకున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. అనంతరం 347 గ్రూపులకు సంబంధించి నాల్గవ విడత రూ.2.57 కోట్ల మెగా చెక్కును ఎమ్మెల్సీ అక్కాచెల్లెమ్మలకు అందజేశారు. సభలో బద్వేలు మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు లక్ష్మీదేవి, రాధాకృష్ణారెడ్డి, ఎంపీటీసీ సరస్వతి, జేసీఎస్ కన్వీనర్ పుల్లయ్య, మార్కెట్‌యార్డు డైరెక్టర్ వెంకటసుబ్బారెడ్డి, మల్లెంకొండేశ్వరస్వామి ఆలయ చైర్మన్ గోవిందరెడ్డి, పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


గోపవరం: సభకు హాజరైన డ్వాక్రా మహిళలు


బద్వేలు అర్బన్: మెగా చెక్కును అందిస్తున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ

మహిళల ఆర్థికాభివృద్ధే జగన్ లక్ష్యం

ఖాజీపేట : మహిళల ఆర్థికాభివృద్ధే సీఎం వైఎస్ జగన్ లక్ష్యమని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం ఖాజీపేటలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో డ్వాక్రా మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ మహిళల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతలుగా డ్వాక్రా మహిళల రుణాలు మాఫీ చేశారన్నారు. మైదుకూరు నియోజక వర్గంలో 3599 మహిళా సంఘాలకు సుమారు రూ. 108 కోట్లు ఇచ్చారన్నారు. అలాగే ప్రతి పెన్షన్ లబ్ధిదారుడికి ఒకటవ తేదీన ఇంటికి వచ్చి రూ. 3వేల పింఛన్ అందజేస్తున్నారన్నారు. ప్రజలను మోసగించడం చంద్రబాబు నైజమన్నారు. డ్వాక్రా మహిళల రుణాలు మాఫీ చేస్తామని చెప్పారు.. చేశారా అని ప్రశ్నించారు. చంద్రబాబు ఇచ్చే హామీలకు విలువ ఉండదన్నారు.

చెక్కుల పంపిణీ

డ్వాక్రా మహిళలకు మెగా చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. అనంతరం సీఎం జగన్ చిత్రపటానికి డ్వాక్రా మహిళలు పాలాభిషేకం చేశారు. సీఎం జగన్ పేరు చెప్పగానే ఒక మహిళ విజిల్ వేస్తూ అందరినీ ఆకట్టుకుంది. అనంతరం ఎంపీపీ అబుబకర్ సిద్ధిక్ సభకు వచ్చిన 5వేల మంది మహిళలకు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, ఎంపీపీ అబుబకర్ సిద్ధిక్, మండల కన్వీనర్ మురళీమోహన్ రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శివరామిరెడ్డి, సచివాలయాల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, పుల్లూరు మాజీ సర్పంచ్ నాగేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు చంద్రశేఖర్, గడ్డం రేణుక, పెద్దిరెడ్డి, యన్నం రాణెమ్మ, పల్లె యేసురత్నం, ఎంపీటీసీలు బండి శ్రీనివాసులు, మండల కోఆప్షన్ సభ్యుడు మున్వర్ పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

దువ్వూరు : మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తెలిపారు. మంగళవారం దువ్వూరులోని సీవీవీ కల్యాణ మండపంలో నాలుగో విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా ద్వారా నాలుగో సంవత్సరం మండలంలోని 8,810 మంది డ్వాక్రా మహిళలకు రూ.6.8 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. ఈ నాలుగేళ్లలో 881 డ్వాక్రా సంఘాలకు రూ.24.32 కోట్లు రుణ మాఫీ ద్వారా అందించామన్నారు. మహిళలకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా చంద్రబాబు మోసం చేస్తే ఇచ్చిన మాటకు కట్టుబడి డ్వాక్రా రుణాలను సీఎం జగన్ మాఫీ చేశారన్నారు. మహిళా సంక్షేమం కోసం కృషి చేస్తూ మహిళల కోసం ఎన్నో పథకాలను సీఎం జగన్ అమలు చేస్తున్నారని తెలిపారు. హామీ ఇచ్చి మోసం చేసింది ఎవరు, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నది ఎవరు అనేది మహిళలు ఆలోచించాలన్నారు. 2019 ఎన్నికల సమయంలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి డ్వాక్రా మహిళలకు బ్యాంకులకు అప్పు ఉన్న రూ.25,571 కోట్లను నాలుగు విడతల్లో చెల్లిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీ మేరకు జగన్ నాలుగు విడతల్లో రుణమాఫీ చేశారన్నారు. రైతులను, కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జెడ్పీటీసీ మేరువ కృష్ణయ్య, వైస్ ఎంపీపీ పీరుజాదా రహమతున్నీసా, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ కానాల ఓబుళరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాషా, దువ్వూరు సర్పంచ్ చెంద్రాయుడు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు రూ.200 కోట్ల రుణమాఫీ

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని డ్వాక్రా మహిళలకు జగనన్న ప్రభుత్వంలో రూ.200 కోట్ల రుణమాఫీ జరిగిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రామేశ్వరం మోరీల వద్ద మెప్మా ఆధ్వర్యంలో వైఎస్సార్ ఆసరా సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని 50 వేల మంది డ్వాక్రా మహిళలకు రూ.160 కోట్ల రుణాలతోపాటు రూ.40 కోట్ల వడ్డీలు కూడా మాఫీ చేశారన్నారు. తనకు రాజకీయ జన్మనిచ్చిన రామేశ్వరం ప్రాంత ప్రజలను తన ఊపిరి ఉన్నంత వరకు గుర్తుంచుకుంటానని అన్నారు. జగనన్న కాలనీల్లో ఇచ్చిన స్థలాలకు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, కమిషనర్ మల్లికార్జున, కౌన్సిలర్లు పాతకోట వంశీధర్‌రెడ్డి, మీగడ దీప్తి, జయలక్ష్మి, కమాల్ బాషా, కోఆప్షన్ సభ్యుడు మల్లికార్జున ప్రసాద్, కామిశెట్టి బాబు, కోనేటి సునంద పాల్గొన్నారు.


ఖాజీపేట: డాక్రా మహిళలకు మెగా చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి


ప్రొద్దుటూరు : డ్వాక్రా రుణమాఫీ మెగా చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

రూ.8.62 కోట్లు మాఫీ..

గోపవరం పంచాయతీ పరిధిలోని 331 డ్వాక్రా సంఘాలకు రూ.8,62,61,340 రుణ మాఫీ అయినట్లు ఎమ్మెల్యే రాచమల్లు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కామనూరు, చెన్నమరాజుపల్లె, గోపవరం గ్రామ పంచాయతీలకు సంబంధించి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ ఆసరా సభ నిర్వహించారు. ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, సర్పంచ్ గద్ద మోషా, జేసీఎస్ మండల కన్వీనర్ ఓబయ్య యాదవ్, ఎంపీటీసీ వసుంధర, వైఎస్సార్‌సీపీ నాయకుడు వెంకటసుబ్బయ్య, వైస్ ఎంపీపీ ఆసం దస్తగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఘనంగా ఆరాధనోత్సవం


త్యాగరాజస్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్న నాయీబ్రాహ్మణులు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక వైఎంఆర్ కాలనీలోని త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. త్యాగరాజ స్వామి చిత్రపటాన్ని పూలతో అలంకరించి ప్రత్యేకంగా రూపొందించిన వాహనంపై కొలువుదీర్చి పురవీధుల్లో ఊరేగించారు.
ప్రొద్దుటూరు : కానపల్లిలో త్యాగరాజస్వామి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని నాయీబ్రాహ్మణులు సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డిని కోరారు.

వైద్య శిబిరం

రాజుపాళెం : మండలంలోని పొట్టిపాడు గ్రామంలో మంగళవారం ప్రొద్దుటూరుకు చెందిన వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజి ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిద్ధేశ్వరరావు తెలిపారు. డాక్టర్లు శ్రీలక్ష్మి, కిముడా రెడ్డి, నరసింహారెడ్డి రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. కార్యకర్మంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, భువనేశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

స్కిప్ రోపింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మైదుకూరు : పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఆది, సోమవారాల్లో జరిగిన రాష్ట్రస్థాయి స్కిప్‌రోపింగ్ పోటీల్లో మైదుకూరు జెడ్పీ బాయ్స్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. పోటీల్లో 19 ఏళ్లలోపు బాలుర విభాగంలో మహ్మద్ బాషా, ఆరిఫ్, హరీశ్వర్ ప్రతిభ చూపి పతకాలు, ప్రశంసా పత్రాలు సాధించారు. అదేవిధంగా 14, 17 ఏళ్లలోపు విభాగంలో పృథ్వీరాజ్, లతీఫ్, సొహైల్, రిహాన్ అనే విద్యార్థులు ప్రశంసాపత్రాలు పొందారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం రమాదేవి, ఉపాధ్యాయులు స్కిప్‌రోపింగ్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

ఆర్టీసీ ఉద్యోగుల ధర్నా

ప్రొద్దుటూరు కల్చరల్ : విశాఖపట్నం ఆర్టీసీ డీపీటీఓ నిరంకుశ వైఖరితో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని ఎన్ఎంయూఏ డిపో కార్యదర్శి భానుప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ డిపో గేటు వద్ద ఎన్ఎంయూఏ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, వీటీరావు, అశోక్‌కుమార్, వైఆర్‌కే రెడ్డి, గ్యారేజి కార్యదర్శి రమణారెడ్డి, అయ్యవారప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం అందిస్తున్న సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి

ప్రొద్దుటూరు కల్చరల్ : మండలంలోని బొజ్జవారిపల్లె గ్రామానికి చెందిన సాదక్‌వల్లి, ఫిరోజ్‌ల కుమారుడు ప్రమాదవశాత్తు బైక్ నుంచి కింద పడి గాయపడ్డాడు. చికిత్స కోసం కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి రూ.15 వేలు ఆర్థిక సహాయాన్ని కొనిరెడ్డి ఫౌండేషన్ ద్వారా అందించారు. అంతకుముందు కొత్తపల్లె పంచాయతీ కార్యాలయంలో గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

అనాథ శవానికి అంత్యక్రియలు


అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న వివేకానంద ఫౌండేషన్ సభ్యులు

బ్రహ్మంగారిమఠం : భిక్షాటన చేసుకుంటూ జీవించే సుబ్బారెడ్డి (80) అనే అనాథకు వివేకానంద ఫౌండేషన్ సంస్థ సభ్యులు మంగళవారం అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. పులివెందుల ప్రాంతానికి చెందిన సుబ్బారెడ్డి గత కొన్నేళ్లుగా వివిధ ప్రాంతాలు తిరుగుతూ భిక్షాటన చేసుకుంటూ జీవించేవాడు. రెండు రోజుల క్రితం మండలంలోని మల్లేపల్లె పంచాయతీ ఎద్దులాయపల్లె గ్రామ సమీపంలోని శివాలయానికి చేరుకున్నాడు. మంగళవారం ఉదయం మృతి చెందిన విషయాన్ని స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు శవాన్ని పరిశీలించి స్థానిక రెవెన్యూ అధికారుల మధ్య పంచనామా నిర్వహించారు. వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డికి శవాన్ని అప్పగించారు. కాశినాయణ మండలంలోని ఓబుళాపురం సమీపంలో అంత్రక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతి నిధులు టి వెంకటసురేష్, సుంకే వెంకటేశ్వర్లు, చిన్ని సునీల్‌కుమార్, తదతరులు పాల్గొన్నారు.

పేదల కోసం జగనన్న ఆరోగ్య సురక్ష

చాపాడు : పేదల ప్రజల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల అధ్యక్షులు తెలిదేల లక్ష్మయ్య అన్నారు. మండలంలోని బద్రిపల్లెలో మంగళవారం మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్ పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని సందర్శించిన ఎంపీపీ వైద్య సేవలపై ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా వైద్య పరిశీలించిన ఎంపీపీ మాట్లాడుతూ.. పట్టణాలకు వెళ్లలేని పేద ప్రజల కోసం గ్రామాల్లో వైద్య నిపుణులచే శిబిరం ఏర్పాటు చేసి అన్ని రకాలైన వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇదే క్రమంలో జిల్లా మలేరియా అధికారి పి.మనోరమ వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్‌నాయుడు, జిల్లా అసిస్టెంటు మలేరియా నివారణాధికారి వెంకట్‌రెడ్డి, వైద్యాధికారులు కావ్యమాధురి, ప్రతాప్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సీహెచ్‌ఓ మహదేవయ్య, ఎంపీహెచ్ఈఓ రాఘవయ్య, సూపర్‌వైజర్ సరస్వతి, ఎఫ్‌పీసీ పర్యవేక్షకులు భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలను పరిశీలిస్తున్న ఎంపీపీ లక్షుమయ్య

జొన్నల కొనుగోలుకు సమాయత్తం

అట్లూరు : రైతుల నుంచి జొన్నలు కొనుగోలు చేసేందుకు సమాయత్తం అవుతున్నట్లు బద్వేలు వ్యవసాయ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు మర్రిపాటి నాగరాజు పేర్కొన్నారు. ఆయన డివిజన్ పరిధిలోని బద్వేలు, అట్లూరు మండలాల్లో పంట దశలో ఉన్న జొన్న పైరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ జొన్న పంట ఆశాజనకంగా ఉందని మంచి దిగుబడి వస్తుందన్నారు. అయితే దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం సివిల్ సప్‌లెస్ శాఖ ద్వారా జొన్నలను కొనుగోలు చేసేందుకు సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. దళారులు రైతుల వద్ద రూ.2200ల నుంచి రూ.2300లకు లోపలే కొనుగోలు చేస్తున్నారన్నారు. అయితే ప్రభుత్వం మాత్రం రూ.3180లకు కొనుగోలు చేస్తుందన్నారు. పండిన జొన్నలను తేమ శాతం తక్కువగా ఉండే విధంగా ఆరబెట్టుకువాలన్నారు. అయితే జొన్న రైతులు రైతుభరోసా కేంద్రం ద్వారా ఈకేవైసీ పూర్తి చేయించుకోవాలని తెలియజేశారు. ఈ అవకాశాన్ని బద్వేలు, అట్లూరు, గోపవరం, సిద్ధవటం మండలాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.


ఆరబెట్టిన జొన్నలను పరిశీలిస్తున్న అధికారులు

వాహనాలు జాగ్రత్తగా నడపాలి

ప్రొద్దుటూరు క్రైం : వాహనాలు నడపడంలో కనీస జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు జరగవని ఎంవీఐ నారాయణనాయక్ తెలిపారు. రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా స్థానిక ఎస్‌కేఎస్‌సీ డిగ్రీ కాలేజీలో మంగళవారం విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవీఐ మాట్లాడుతూ రహదారి భద్రతా నియమాలు పాటించకపోవడం వల్లనే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ట్రాఫిక్ సీఐ యుగంధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టణాన్ని శుభ్రంగా ఉంచండి

ప్రొద్దుటూరు : పట్టణాన్ని శుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత మనపైనే ఉందని మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జున తెలిపారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఆయన మంగళవారం ఉదయమే పట్టణంలోని ప్రధాన రోడ్ల వెంబడి పారిశుధ్య పనులను పరిశీలించారు. కూరగాయల మార్కెట్‌కు వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అందరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.

మహాత్మా గాంధీకి నివాళి

మైదుకూరు : మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం అమ్మవారిశాలలో ఆర్యవైశ్యసభ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సభ నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ చేసిన కృషిని కొనియాడారు. ఆర్యవైశ్యసభ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాలను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో దొంతు వెంకటసుబ్బయ్య దరిశా సునీల్, ఎలిశెట్టి గురుప్రసాద్, పల్లె వెంకటేశ్వర్లు, రమణయ్య, చిలంకూరు మారుతి, పబ్బతి వేణు, పేరూరు రాము, సురేంద్ర, మలిపెద్దు హరినాథ్ పాల్గొన్నారు.

రైతులకు సాగునీరు అందించిన ఘనత ఎమ్మెల్యే రాచమల్లుదే

రాజుపాళెం : 2023–24 సంవత్సరంలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో పంటలకు సాగు నీరు అందించడంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఇరిగేషన్ అధికారుల కృషి అభినందనీయమని మండల ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండల పరిషత్ సభాభవనంలో మంగళవారం మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలవరం కాలువలకు పూడికతీత పనులు చేపట్టి చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు అందించామని తెలిపారు. మైలవరం నీటిని కేసీ చాపాడు కాలువకు మళ్లించి అక్కడి రైతులకు కూడా సాగు నీరు అందించేందుకు ఎమ్మెల్యే రాచమల్లు ప్రత్యేక చర్యలు తీసుకున్నారన్నారు. మండలంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. ఎంపీడీఓ వెంకటరెడ్డి మాట్లాడుతూ విశ్వకర్మ యోజన పథకం కింద దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో రాజుపాళెం మండలం క్రీడాకారులు మంచి ప్రతిభకనబరిచారని తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజారామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి సమస్య లేకుండా చర్యలు చేపడుతామన్నారు. మండల వ్యవసాయాధికారి శివరామకృష్ణారెడ్డి, పశువైద్యాధికారి ప్రదీప్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇందిరారాణి, ఈఓపీఆర్డీ ఆలీఖాన్, ట్రాన్స్‌కో ఏఈ వేణుగోపాల్, హౌసింగ్ ఏఈ శేఖర్, కేసీ కెనాల్ ఏఈ జాన్సన్, ఆర్‌అండ్‌బీ ఏఈ దస్తగిరి, ఆయా గ్రామాల్లోని ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండల ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణరెడ్డి

ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సన్నద్ధం కావాలి

పోరుమామిళ్ల : విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పది పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం కావాలని రచయిత ఎస్.పి.గఫార్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఎస్.దాదాపీర్‌లు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఓఎల్ఎఫ్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఆరోగ్యరాణి అధ్యక్షతన పది పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. చక్కని చేతిరాతతో పరీక్షలు రాస్తే మంచి మార్కులు పొందవచ్చన్నారు. విద్యార్థులు బృంద చర్చలలో పాల్గొని పాఠ్యాంశాలపై చర్చించుకుంటే విషయం చాలా కాలం జ్ఞాపకం ఉంటుందన్నారు. అనవసర భయాందోళనలకు స్వస్తి చెప్పి శ్రద్ధగా చదవాలన్నారు. పరీక్షలు పూర్తయ్యే వరకు సెల్‌ఫోన్లు, టీవీలకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులై పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిస్టర్ విజయరాణి, జాని, ఇందిర, మల్లిక, సరళ, కావేరి పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న గఫార్

డీపీటీఓపై చర్యలు తీసుకోవాలని ధర్నా

మైదుకూరు : ప్రజా రవాణా సంస్థ (ఆర్టీసీ)కు నష్టాలు వచ్చే విధంగా వ్యవహరిస్తున్న విశాఖ జిల్లా డీపీటీఓపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం మైదుకూరు డిపో వద్ద నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అసోసియేషన్ ఉద్యోగులు డీపీటీఓ వ్యవహారంపై ఎర్ర రిబ్బన్లు ధరించి ధర్నాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ డిపో అధ్యక్షుడు బీఎస్ రెడ్డి, కార్యదర్శి జి.సిద్ధయ్య, మాజీ కార్యదర్శి వీఎస్ రాయుడు తదితరులు మాట్లాడుతూ విశాఖ జిల్లా డీపీటీఓ ఆర్టీసీకి నష్టం కలిగించే విధంగా సర్వీసులను రద్దు చేస్తున్నారని ఆరోపించారు. సంస్థను లాభాల్లోకి తీసుకొచ్చేందుకు సలహాలు, సూచనలు ఇచ్చిన నేషనల్‌మజ్దూర్‌కమిటీ అసోసియేషన్ ఉద్యోగులను ఆయన వేధిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వెంటనే 1/2019 సర్క్యులర్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ఎంయూఏ ఉద్యోగులను పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించేందుకు కారణమైన డీపీటీఓపై చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని డిపోలలో ఒకే విధమైన కౌన్సిలింగ్ విధానంలో చార్ట్‌ను వేయాలని డిమాండ్ చేశారు.

కళాశాల నూతన భవనాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

దువ్వూరు : మండలంలోని పుల్లారెడ్డి పేటలోని శ్రీనివాస ఎయిడెడ్ జూనియర్ కళాశాల నూతన భవనాలను మంగళవారం డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు కళాశాల ప్రాంగణమంతా కలియతిరిగారు. అత్యాధునిక హంగులతో, మంచి వసతులతో కళాశాల నూతన భవనాలను నిర్మించినందుకు కళాశాల కరస్పాండెంట్, రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డిని వారు అభినందించారు.


కళాశాల భవనాలను ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించండి

కలసపాడు/కాశినాయన : గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కలసపాడు, కాశినాయన మండలాల వైద్యాధికారులు శైలజ, ప్రశాంతిలకు ఏఎన్ఎంలు వినతిపత్రం అందజేశారు. గర్భిణీ మొదలుకుని బిడ్డకు 5 సంవత్సరాలు వచ్చే వరకు వారి పూర్తి వివరాలను ఆర్‌సీహెచ్ పోర్టల్‌లో ప్రతి నెల ఏఎన్ఎంలు పొందుపరుస్తున్నామని, దానికి అలవెన్స్ వచ్చేదని, ప్రస్తుతం మమ్మల్ని కాదని ఎంఎల్‌హెచ్‌పీ, సీహెచ్‌ఓలు పనిచేస్తున్నారని, ఆ అలవెన్స్ వారికి ఇవ్వడం అన్యాయమన్నారు. మా సేవలను గుర్తించి మాకు రావాల్సిన భత్యం మాకే ఇవ్వాలని కోరారు. ఏఎన్ఎంలు ఎం.అరుణకుమారి, స్వర్ణలత, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి గ్రస్తులపై వివక్ష చూపవద్దు


చాపాడు: కుష్టు నివారణపై ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది


బి.కోడూరు: కుష్టువ్యాధి నిర్మూలనపై ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు


గోపవరం: సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ సరస్వతి

ప్రొద్దుటూరు క్రైం : కుష్టు వ్యాధి గ్రస్తుల పట్ల వివక్ష చూపొద్దని 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి తెలిపారు. జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం వైఎంఆర్ కాలనీలో స్పర్శ కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సకాలంలో మందులు వాడితే కుష్టు వ్యాధి పూర్తిగా నయం అవుతుందని కౌన్సిలర్ ఈ సందర్భంగా తెలిపారు. డాక్టర్ హిమబిందు మాట్లాడారు. అనంతరం వైఎంఆర్ కాలనీలోని వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంఓ శివశంకరయ్య, కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎంవీ సుబ్బారెడ్డి , ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

బద్రిపల్లెలో అవగాహన ర్యాలీ..

చాపాడు: ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 13వ తేది వరకూ వివక్షతను ముగిద్దాం – గౌరవాన్ని స్వాగతిద్దాం అనే నినాదంతో కుష్టు నివారణపై పక్షోత్సవాలను నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్ తెలిపారు. మండలంలోని బద్రిపల్లె గ్రామంలో కుష్టు నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఇదే క్రమంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.. చర్మంపై రంగు మారిన మచ్చలు, పొడలు, లావుగా మారిన లేక నొప్పితో కూడిన నరములు, కాళ్లు, చేతుల కండరాలలో బలహీనత, నొప్పిగా అనిపించని పుండ్లు చేతులలో కాళ్లలో ఉండటం, కళ్లు పూర్తిగా మూసుకోలేకపోవడం, చర్మంపై బుడిపెలు ఉండటం లాంటి లక్షణాలు ఉంట వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్షుమయ్య, జిల్లా మలేరియా నివారణాధికారి మనోరమ, ఎంపీడీఓ శ్రీధర్‌నాయుడు, సీహెచ్‌ఓ మహదేవయ్య, ఎంపీహెచ్ఈఓ రాఘవయ్య, ఎఫ్‌పీసీ భాస్కర్, రమేష్, నారాయణరెడ్డి, సచివాలయ సెక్రెటరి సురేష్‌రెడ్డి, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బి.కోడూరు : మండలంలోని మున్నెల్లి గ్రామ సచివాలయంలో మంగళవారం బి.కోడూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వినీత్‌కుమార్‌రాజు ఆధ్వర్యంలో కుష్టువ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఈ నెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు కుష్టువ్యాధి నిర్మూలన పక్షోత్సవాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా కుష్టువ్యాధి మైక్రో బ్యాక్టీరియం లెప్రే అనే బాక్టీరియా వలన వస్తుందన్నారు. శరీరంపై స్పర్శలేని మచ్చలు, చర్మంపై రాగిరంగు మచ్చలు లేదా పొడలు, చేతులు, పాదాలు తిమ్మిర్లుగా అనిపించడం, కళ్లు పూర్తిగా మూసుకోలేకపోవడం వంటి లక్షణాలు ఉంటే కుష్టువ్యాధిగా అనుమానించి వైద్యాధికారులను సంప్రదించాలని తెలిపారు. అనంతరం కుష్టువ్యాధి నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.గురయ్య, మండల ఉపాధ్యక్షుడు మాధవరెడ్డి, పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్, సీహెచ్‌ఓ నాగమణి, లెప్రసీ నోడల్ అధికారి జాన్‌విలియం, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గోపవరం : కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపవద్దని మాజీ ఎంపీపీ గోపవరం సరస్వతి పేర్కొన్నారు. మంగళవారం గోపవరం సచివాలయంలో కుష్టువ్యాధి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ కుష్టువ్యాధిని నివారించుకునేందుకు అవకాశం ఉందని, వైద్యుల సలహాల మేరకు చికిత్స చేయించుకుని వ్యాధిని నిర్మూలించుకోవాలని సూచించారు. వైద్యాధికారి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీడీఓ విజయకుమార్, సీహెచ్‌ఓ గౌస్, ఏఎన్ఎం సుజాత, వాటర్ బోర్డు మెంబర్ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.